క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో గొంగిడి

తుర్కపల్లి : మండలంలోని జేతరాంతండాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం డీసీసీబీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో నవీన్, శేఖర్, అఖిల్, చందు, నవీన్, నరేశ్, లక్ష్మన్, సురేందర్, శంకర్ తదితరులున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దూనాయక్ తదితరులున్నారు.

కల్యాణ మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో సుదర్శన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద రూ.50లక్షల నిధులతో నిర్మించనున్న కల్యాణం మండపం, ముఖద్వారం పనులకు ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, ఓంప్రకాష్‌గౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, సర్పంచ్‌లు జక్కా కవిత రాఘవేందర్‌రెడ్డి, ప్రభాకర్, కృష్ణ, మురళి, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌గా చక్రపాణి



ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా పి.చక్రపాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. చక్రపాణి రాష్ట్ర సచివాలయంలో ఉన్నత విద్యాశాఖ విభాగంలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రస్తుత కమిషనర్‌గా పనిచేసిన ఎ.మారుతీప్రసాద్ సీడీఎంఏకు బదిలీఅయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన బడె బాలయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ పగిళ్ల స్వప్న రాంరెడ్డి, ఎంపీటీసీ శ్రీదేవిశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ముద్దం మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, నాయకులు జంగారెడ్డి, మహేందర్, బాలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రమణకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న పద్మశాలీలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలీ కులస్తులు శనివారం ఎమ్మెల్సీ ఎల్.రమణను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నేత కార్మికులకు, మరమగ్గాలకు ఉచిత విద్యుత్‌ను అందివ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సీఎం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు బింగి సుదర్శన్, చెన్న నర్సింగరావు, బల్ల మురళి, ఎలగందుల శ్రీనివాస్ ఉన్నారు.

పంట రుణాల రెన్యూవల్‌తోనే రుణమాఫీ వర్తింపు

మోత్కూరు : పంట రుణాలు పొందిన ప్రతి రైతు ఆరు మాసాలకు ఒకసారి వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేస్తేనే ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తిస్తుందని మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కంచర్ల అశోక్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో శనివారం రైతు సేవా సహకార సంఘం 54వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.వెంకటయ్య, సహకార సంఘం వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, దేవసరి రాములు, జిట్ట లక్ష్మయ్య, కారుపోతుల ముత్తయ్య, బుషిపాక సుజాత, బండ పద్మ, మోత్కూరు, అడ్డగూడూర్ మండలాల రైతు బంధు కోఆర్డినేటర్లు కె.సోంమల్లు, టి.మేఘారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, కౌన్సిలర్లు వెంకన్న, కుమారస్వామి, సీఈఓ కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు తీరనున్న ఇబ్బందులు

- భువనగిరిలో రూ.42లక్షలతో రైతు సేవా కేంద్రం ఏర్పాటు
- రూ.2కోట్లతో ధాన్యం, ఎరువుల నిల్వ గోదాం నిర్మాణం
- ఈనెల 27న శంకుస్థాపన చేయనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



భువనగిరిలో రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలం

భువనగిరి : రైతు సేవా కేంద్రం ఏర్పాటుతో భువనగిరి నియోజవర్గంలోని మండలాల రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ కేంద్రం త్వరలోనే రైతులకు అందుబాటులోకి రానుంది. ఇందుకోసం భువనగిరి పట్టణ శివారులో ఇప్పటికే స్థలాన్ని గుర్తించి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి పట్టణం, మండలంతో పాటు బీబీనగర్, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల రైతులు కేంద్రం ద్వారా సేవలను పొందే అవకాశం ఉంది. ఈనెల 27న కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

రూ.2కోట్లతో ధాన్యం, ఎరువుల నిల్వలకు గోదాం నిర్మాణం..

పట్టణంలోని బస్వాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో హుస్నేబాద్‌లోని సర్వే నంబర్ 107లో ఎకరం ప్రభుత్వ స్థలాన్ని రైతు సేవా కేంద్రానికి కేటాయించారు. ఈ స్థలంలో ప్రస్తుతం భువనగిరి పీఏసీఎస్‌కు సంబంధించి నిధులు రూ.42లక్షలతో ప్రహారి, నీటి వసతి, ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కల్లం వంటి వాటిని ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఇదే ప్రదేశంలో సుమారు 1000మెట్రిక్ టన్నుల ధాన్యం, ఎరువుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించనున్నారు. ఇందుకోసం నాబార్డ్ (ఎన్‌ఏబీఏఆర్‌డీ) నుంచి రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయి.

రైతులకు అందే సేవలు..

రైతు సేవా కేంద్రం అందుబాటులోకి వస్తే రైతులకు ప్రధానంగా ఎరువుల విక్రయాలు, ధాన్యం కొనుగోలు, విత్తనాల విక్రయాలు జరగనున్నాయి. వాటితో పాటు వ్యవసాయానికి, ఉద్యానవన పంటల సాగుకు సంబంధించిన విధానాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలను ఇక్కడే నిర్వహించుకునే విధంగా సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు దూరంవెళ్లాల్సిన తిప్పలు తప్పనున్నాయి.

రైతులకు సేవలందించేందుకు కేంద్రం



భువనగిరిలో రైతు సేవా కేంద్రం ఏర్పాటు చేసుకోవడంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ కేంద్రం ద్వారా రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కేంద్రం నుంచి రైతులు సేవలను సద్వినియోగం చేసుకోవాలి. భువనగిరి పీఏసీఎస్ ప్రస్తుతం 3సంవత్సరాల కాలంలో రూ.5కోట్ల పంట రుణాలు ఇవ్వడంతో పాటు ప్రస్తుతం రూ.12కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఈ సంఘంలో 4407మంది సభ్యులు ఉన్నారు. ఈనెల 27న మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదగా రైతు సేవా కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు.

– నోముల పరమేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భువనగిరి

చౌటుప్పల్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రభుత్వ, దివీస్ పరిశ్రమ సీఎస్సార్ నిధులు సుమారు రూ.5కోట్లతో చేపట్టిన బీటీరోడ్లు, సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2018తర్వాత ఆగిపోయిన అభివృద్ధి ఇటీవల జరిగిన ఉప ఎన్నికలతో పరుగులు పెడుతుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములైన దివీస్ పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమాలలో దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సర్పంచ్‌లు మునగాల ప్రభాకర్‌రెడ్డి, ముద్దం సుమిత్రసత్తయ్య, రిక్కల ఇందిరసత్తిరెడ్డి, ఎలువర్తి యాదగిరి, చక్రం జంగయ్య, గుర్రం కొండయ్య, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లేషం, ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ఉపసర్పంచ్‌లు, మాధవరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆరెగూడెంలో అడ్డగింత..

మండలంలోని ఆరెగూడెంలో దివీస్ పరిశ్రమ సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం, బీటీరోడ్డు, సీసీరోడ్డు, చెరువు పూడికతీత పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బీజేవైఎం రాష్ట్ర నాయకులు మునగాల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. పరిశ్రమతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

బీమా చెక్కు అందజేత

మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గంజి కన్నయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో అతడికి జిల్లాలోనే మొట్టమొదటి సారిగా చేనేత బీమా పథకం కింద మంజూరైన రూ.5లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



యాదగిరిగుట్ట రూరల్ : పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని విప్ గొంగిడి సునీత అన్నారు. శనివారం మండలంలోని మహబూబ్‌పేటలో సీడీపీ–ఎమ్మెల్సీ నిధులు రూ.13.50లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. అదేవిధంగా మహబూబ్‌పేట నుంచి బాపనిగూడెం వరకు 4కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3.60కోట్లు ఇటీవల మంజూరు చేయడంతో గ్రామస్తులు ప్రభుత్వ విప్‌కు, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కేసీఆర్, ప్రభుత్వవిప్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సర్పంచ్ ఆరె స్వరూప, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేల రంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆలేరురూరల్ : ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తెలిపారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమె స్వీకరించి మాట్లాడారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మల్లేషం, రాములు, శ్రీకాంత్ ఉన్నారు.

చెక్కు అందజేత

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త చిన్నం శ్రీరాములుకు మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కు మృతుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శనివారం అందజేశారు.

ఎల్‌ఓసీ అందజేత

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కునగల్ల లక్ష్మికి ఎమ్మెల్యే గొంగిడి సునీత ఎల్‌ఓసీ శనివారం అందజేశారు. ఆమె వెంట పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, కునగల్ల రాములు తదితరులున్నారు.

దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది

మోటకొండూర్ : అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తెలంగాణ వైపు దేశం మొత్తం చూస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలు అన్నారు. మండలంలోని చందేపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ నిధుల నుంచి ఎస్సీ కమ్యూనిటీ హాల్, పీర్ల కొట్టం, మదిర గ్రామమైన దుర్సగానిపల్లిలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, గ్రామసర్పంచ్ ముస్నీ, యాదయ్య, కృష్ణంరాజు ఉన్నారు.

పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన



భూదాన్‌పోచంపల్లి : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో శనివారం అంగన్‌వాడీ కేంద్రం–1 ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులచే మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ చిరుధాన్యాలలో ఉండే పోషకాలు, పోషకాహార లోప నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్లు ఎం.జంగమ్మ, బి.శోభ, పారిజాత, శివరాణి, సువర్ణ పాల్గొన్నారు.

రామన్నపేట : పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నతపాఠశాలలో పోషణపక్షం నిర్వహించి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎం.లలిత, మణెమ్మ, జి.లలిత, ఎం.పుష్ప, ఎం.రేణుక, సువర్ణ, కవిత పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి జెడ్పీ పాఠశాలలో కిషోర బాలికలకు శనివారం అంగన్‌వాడీ టీచర్లు పాండవుల కల్పన, రమాదేవి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామూర్తి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



తుర్కపల్లి : ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్ : మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

భువనగిరి : రాహుల్ గాంధీపై అనర్హత వేటు, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల మండలంలోని పచ్చర్లబోడుతండాలో యూత్ కాంగ్రెస్‌లో నాయకులు బానోత్ మహేష్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బానోత్ నర్సింహ, నరేష్, రాజేందర్, జైహింద్‌నాయక్, ఎంపీటీసీ సుజాతగోవర్ధన్, ఉపసర్పంచ్ తిరుపతి, పాండు, శంకర్, పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడం దుర్మార్గపు చర్య అని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను, ఫ్లెక్సీని దహనం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎడగండ్ల సుధాకర్, మనోజ్‌కుమార్, రాకేష్, తాహెర్, గిరిష్, మహేందర్ ఉన్నారు.

ఆలేరురూరల్ : కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై లోక్‌సభలో అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, నీలం వెంకటస్వామి, కలకుంట్ల లోకేష్, టౌన్ అధ్యక్షురాలు అనీత, శంకర్, రమేష్, విక్రమ్ పాల్గొన్నారు.

గుట్టలో కాంగ్రెస్ నిరసన

యాదగిరిగుట్ట : ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మాట్లాడారు.

రాజాపేట : రాహులుగాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, నాయకులు మంచాల వీరేషం, బెడిదె నర్సింహులు, రాంజీనాయక్ చౌహాన్, విఠల్‌నాయక్, యాదగిరి, బాబు, నరేష్, భాస్కర్‌గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందుగుల బాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో అక్బర్‌అలీ, ఏపూరి సతీష్, రమేష్, చంద్రారెడ్డి, నరసింహ, రాములు తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం) : ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలోని రాయిగిరి–మోత్కూరు ప్రధాన రహదారిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో చేశారు. అనంతరం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, సుబ్బురు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కండడి అనంతరెడ్డి, ఉపసర్పంచ్ నవ్య, నాయకులు సిద్దులు, లక్ష్మారెడ్డి, మల్లేశంగౌడ్, మురళి పాల్గొన్నారు.

వలిగొండ : రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో రవి, కృష్ణయ్య, సుధాకర్, సహదేవ, సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు .

అడ్డగూడూరు : రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసి కేంద్రం కుట్ర చేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకుడు జ్ఞానసుందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు పాశం సత్యానారాయణ, గూడెపు పాండు, వల్లంభట్ల రవీందర్, నాగరాజు, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై లోక్‌సభ సెక్రటేరియేట్ ఎంపీగా అనర్హత వేటు వేయడం దుర్మార్గమని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు.

రామన్నపేట : దేశంకోసం ప్రాణత్యాగం చేసిన నెహ్రూ కుటుంబం పట్ల మోదీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం దారుణమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్ అన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం పట్టణంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఇజాజ్,శివ, బాబు, మహ్మద్ ఇంతియాజ్, శంకరయ్య, అంజిరెడ్డి, లింగస్వామి, మల్లేశం ఉన్నారు.

గుండాల : రాహుల్‌గాంధీపై వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఎ.రాంరెడ్డి, కొర్న నరేష్, నాయకులు రాజరత్నం, భిక్షం, పరశురాములు, రవికుమార్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : రాహుల్‌గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేషయాదవ్, రేగు రమేష్, పల్లె శ్రీనివాస్, ప్రదీప్, పాండు, నాగరాజు ఉన్నారు.

తుర్కపల్లి : దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీది అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు నిర్ణయాన్ని నిరసిస్తూ తెలంగాణ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, వనజహన్మంత్‌రెడ్డి ఉన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నామన్నారు. మార్చి 23చీకటి రోజన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల చేపట్టిన జోడో యాత్రతో పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి సుర్వి నర్సింహగౌడ్, నాయకులు గడ్డం రఘుపతి, వరగంటి రాజేందర్, బోయ దేవేందర్, అచ్చయ్య, లింగస్వామి, భార్గవ్ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

మోటకొండూర్ : రైతులు అయిల్ పామ్, ఇతర వాణిజ్య పంటలు సాగు చేసి ఆర్థికాభివృద్ధిని సాధించాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ఈరగాని సత్యనారాయణ 5ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, పైళ్ల ఇందిర, నర్మద, జ్యోతిలక్ష్మీ, ఐయిలయ్య, నాయిని రాంచంద్రారెడ్డి, బీస కృష్ణంరాజు, రమేష్, ప్రవీణ్, సుజాత, నజీమ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పంట నష్ట వివరాల సేకరణ

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వడగండ్ల వానకు నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో సేకరించారు. సాగు, జరిగిన నష్టం వివరాలను రైతులను అడిగి నమోదు చేశారు. ఇప్పటి వరకు మండలంలో 9835ఎకరాల్లో వరికి నష్టం జరిగినట్లు ఏఓ ఎస్.శిల్ప తెలిపారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, బాలరాజు, శంకర్‌రెడ్డి, జయప్రకాశ్, బుగ్గయ్య ఉన్నారు.

తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి

భూదాన్‌పోచంపల్లి : అక్రమంగా అరెస్ట్ చేసిన తీన్మార్ మల్లన్నను వెంటనే విడుదల చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం కక్ష కట్టి అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని విమర్శించారు. సమావేశంలో యాదగిరి, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

పన్ను చెల్లించని ఇళ్లకు తాళాలు

చౌటుప్పల్ : ఇంటి పన్నుల కోసం మున్సిపల్ సిబ్బంది శనివారం పట్టణ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో పన్ను చెల్లించని ఇళ్లకు అధికారులు తాళాలు వేశారు. రూ.76వేల 714 బకాయి ఉన్న ఓ ఇంటి మడిగెకు తాళం వేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘుపతి, బిల్ కలెక్టర్లు, తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి : మండల కేంద్రంలోని బీసీకాలనీలో రూ.5లక్షలు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరైన సీసీరోడ్డు పనులకు శనివారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, ఎంపీటీసీ వనజహన్మంత్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

బైండ్ల కళాకారుడికి నంది పురస్కారం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ బైండ్ల కథ కళాకారుడు వగ్గు రాణాప్రతాప్‌కు ఉగాది నంది పురస్కారం లభించింది. ఉజ్వల సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అవార్డును అందజేశారు. అవార్డు పొందిన రాణాప్రతాప్‌ను శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట : గ్రామాల్లో దొంగతనాలు జరుగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. శనివారం మండలంలోని కక్కిరేణిలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : గ్రామాలో చోరీలు జరగకుండా ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని ఎస్‌ఐ మధుసూదన్ అన్నారు. శనివారం మండలంలోని వర్టూర్‌లో శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బీబీనగర్ : ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ వెంకటయ్య కోరారు. మండల కేంద్రంలో ఎస్‌ఐ సైదులు ఆధ్వర్యంలో సీసీ కెమెరాల అవశ్యకత, సైబర్ నేరాలపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలో దొంగతనాలు అరికట్టాలని ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయా గ్రామాల్లో ఆయన అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యాట పోషమణిపెంటయ్య, అమల బాలక్రిష్ణ, ఉపసర్పంచ్ సీతరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు,దూడ మృతి

రామన్నపేట : విద్యుదాఘాతంతో ఆవు, దూడ మృతిచెందాయి. ఈ ఘటన శనివారం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన బండ అయిలయ్య–అండాలు పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. రోజు మాదిరిగానే అయిలయ్య ఆవులు, గేదెలను జూనియర్ కళాశాల సమీపంలోని పొలంలో మేపుతున్నాడు. ఆ సమయంలో విద్యుత్‌తీగ తెగిపడి ఆవుదూడ మీద పడడంతో అరిచింది. అరుపులు విని తల్లి ఆవు దూడవద్దకు వచ్చి స్పృశించగా షాక్‌కు గురైంది. ఆవు, దూడ రెండు అక్కడికక్కడే మృతిచెందాయి. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



వార్డుల్లో పర్యటిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శనివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని శృతినగర్, స్టేషన్ గడ్డ, హనుమాన్‌వాడ, సంజీవ్‌నగర్ తదితర వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఈ ప్రాంతాలు నేటికి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారం, సరైన డ్రెయినేజీ వ్యవస్థలేదని దీంతో దుర్వాసన వస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అనర్హత వేటు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు సోమయ్య, శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, వినోద్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యాత్ర ఈనెల 28న భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, మెరుగు వెంకటేశం, కలుకూరి రామచందర్, సురేష్, పాల్గొన్నారు.

గుండాల : సీపీఎం ఆధ్వర్యంలో మార్చి 28నుంచి ఆలేరులో చేపట్టనున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సత్యనారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ఈనెల 28న పట్టణానికి చేరుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట నాయకులు నర్సింహ, అనురాధ, చంద్రారెడ్డి ఉన్నారు.

సభ విజయవంతం చేయాలి

మోత్కూరు : భువనగిరిలో ఈనెల 28న నిర్వహించే జనచైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, రాములమ్మ, వెంకటనర్సు, రాములు, రాంరెడ్డి, ప్రభాకర్, నర్సింహ పాల్గొన్నారు.